# అభివృద్ధి బాధ్యత బీఆర్‌ఎస్‌దే

- ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- 1వ వార్డులో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నారాయణఖేడ్, అక్టోబర్ 8: నారాయణఖేడ్ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 1వ వార్డు చాంద్‌ఖాన్‌పల్లిలో రూ. 80లక్షలతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డు పనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వేగవంతమైన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీగా ఉన్న నారాయణఖేడ్‌ను మున్సిపాలిటీగా మార్చామని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఏర్పాటైన తరువాత ఇప్పటి వరకు రూ. 1.50కోట్ల నిధులు మంజూరు కాగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ. 50కోట్ల నిధులు మంజూరు దశలో ఉన్నాయన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలను గుర్తించి పూర్తి స్థాయిలో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కల్హేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఎంఏ.నజీబ్, స్థానిక కౌన్సిలర్ కవిత విఠల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్, నాయకులు రవీందర్‌నాయక్, కిష్టారెడ్డి, ప్రసాద్, గోపాల్, ఈశ్వర్, పండరినాయక్ పాల్గొన్నారు.

**ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ**

నారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ తండాలో రూ. 5 లక్షలతో నిర్మించనున్న ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నియోజకవర్గంలో 60తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు దాదాపు అన్ని తండాలకు బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి పలు తండాలకు రోడ్లు వేయగా మరికొన్ని త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీవించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి, రవీందర్‌నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

**ఉచిత కోచింగ్ సాకారమైంది**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం ద్వారా ఎంబీఆర్ ఫౌండేషన్ ద్వారా తాను చేపట్టిన ఉచిత కోచింగ్ సెంటర్ లక్ష్యం సాకారమైందని ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం జూకల్ శివారులోని ఆడిటోరియంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువకులు సాధన చేసేందుకు అవసరమైన వనరులు అందుబాటులో లేకపోవడంతో తాను సొంత ఖర్చుతో కోచింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి ఉచితంగా మెటిరియల్ పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సంఘం బాధ్యులు మల్‌గొండ, గోపాల్, పండరి, నర్సింహులు, జైపాల్, భీమన్న పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..**

నారాయణఖేడ్, అక్టోబర్ 8: బీఆర్ఎస్ ప్రభుత్వ ఫలాలు తలుపు తట్టని గడప లేదని, ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం చేరిన కారణంగానే ప్రజలు గులాబి జెండాను తమ గుండెలకు హత్తుకుంటున్నారని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం హంగిర్గ(కె) సర్పంచ్ యశోదమనోహర్, ఎంపీటీసీ ప్రేమల దేవేంద్రప్పలు సహా వార్డు సభ్యులు పెద్ద ఎత్తున తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే దిశగా అమలు చేస్తున్న పథకాలకు ఆకర్శితులై చేరామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, నాయకులు పాల్గొన్నారు.


మున్సిపాలిటీ 1వ వార్డులో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న హంగిర్గ(కె) సర్పంచ్, ఎంపీటీసీ

## సబ్బండ వర్గాలకు చేయూత

పుల్కల్, అక్టోబర్ 8 : సబ్బండ వర్గాలకు చేయుతనందిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ముద్దాయిపేట గ్రామంలో మైనార్టీ సోదరులకు రూ. 10లక్షల నిధులతో మైనార్టీ కమ్యునిటి భవణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సహాయ సహకారాలతో ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్ల కుర్మలు, ముదిరాజ్‌లకు, గౌడ కులస్తులకు సబ్బండ వర్గాలకు చేయుతనందిస్తున్నది ఒక్క బీఆర్ఎస్ పార్టీయేనని కొనియాడారు. బీఆర్స్ ప్రభుత్వానికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాషాపటేల్, మక్బుల్‌పాషా, సలీంపాషా, ఖిజర్ పాషా, జాకీర్‌పాషా, మాణయ్య, భాగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.


మైనార్టీ కమ్యునిటి భవనానికి శంకుస్థాపన చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్

## ఉద్యాన పంటల సాగు పై అవగాహన

జహీరాబాద్, అక్టోబర్ 8: వ్యవసాయ పంటల సాగు విధానంపై క్షేత్రస్థాయిలో విద్యార్థులు పర్యటించి అవగాహన చేసుకోవాలని జహీరాబాద్ వ్యవసాయ శాఖ ఏఈవో ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో కొండలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్‌కు చెందిన విద్యార్థులు పర్యటించి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకున్నారు. కాలక్రమేన పట్టిక, సమస్యల చెట్టు, చపాతి చిత్రం పై చార్ట్ వేసి రైతుల శాతం, మట్టి నమూన వంటిని తెలుసుకొన్నారు. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలు వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు అక్షయ్, దీక్షత, మౌనిక, మనస్వీని లీల, లిప్రూ, అఖిల, ఆర్తి, మేఘనతో పాటు రైతులు శివన్న, అశోక్, మచ్చేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, విఠల్, సంగ్రాం, పాండు ఉన్నారు.


చిన్న హైదరాబాద్ గ్రామంలో ఉద్యాన పంటల సాగు విధానం తెలుసుకున్న కొండాలక్ష్మణ్ బాపూజీ కళాశాల విద్యార్థులు

## కానిస్టేబుల్ సాధించిన అభ్యర్థులకు సన్మానం

మునిపల్లి, అక్టోబర్ 8 : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ ఉద్యోగల ఫలితాల్లో మునిపల్లి గ్రామానికి చెందిన వీరేశం, మన్నే గణేష్‌లు పోలీస్ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడంతో ఆదివారం మునిపల్లి సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో మునిపల్లి గ్రామ పెద్దలు, యువకులు ఉద్యోగం సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యాసనాలకు అలవాటుపడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కొత్తూర్‌లో కాలిన ఇల్లు

కోహీర్, అక్టోబర్ 8: మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఇల్లు కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు బాధితురాలికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటిని మంజూరు చేస్తానని హామీనిచ్చారు. కొత్తూర్ గ్రామానికి చెందిన గొల్ల మహానంద కూలీ పని చేసేందుకు బయటకు వెళ్లింది. ఇంటిలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పొగను గమనించిన స్థానికులు మంటలను ఆర్పారు. స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాణిక్‌ప్రభు స్పందించి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందించాడు. భర్త కూడా లేని మహానంద తన ఇల్లు కాలిబూడిద అయిన విషయాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు దృష్టికి తీసుకుపోయాడు. బాధితురాలు మహానందకు తక్షణమే గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు.


కొత్తూర్(డి) గ్రామంలో కాలిపోయిన ఇల్లు

## సిర్గాపూర్ లో చీరెలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ


సిర్గాపూర్ : కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, అక్టోబర్ 8: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిర్గాపూర్ ఎంపీపీ ఆఫీసులో ఆడపడుచుల కోసం ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరెలను ఆయన పంపిణీ చేశారు. గ్రామానికి ఒక్క కిట్ చొప్పున వచ్చిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సక్రమంగా అమలవుతున్న సంక్షేమ ఫలాలు చూసి ఆకర్షితులై పలు గ్రామాల నుంచి నిత్యం కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో సుజాత, సర్పంచ్ జంగం స్వప్నశంకరయ్యస్వామి, ఎంపీటీసీ పీరప్ప, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

**రూ.65లక్షలతో మంగళ తండాకు బీటీ రోడ్డు**

మండలంలోని సర్పంచ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంగళతండాకు బీటీ రోడ్డు సౌకర్యం కోసం రూ. 65లక్షల నిధులు మంజరు అయ్యాయి. కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే స్థానిక సర్పంచ్ దశరథ్, ఎంపీటీసీ శాంతాబాయితో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు రాఘవరెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరావు, తండావాసులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి

మునిపల్లి,అక్టోబర్ 8: తెలంగాణ ప్రభుత్వ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మునిపల్లి జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మునిపల్లిలో ప్రభుత్వం మంజురు చేసిన రూ. 15లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు అన్ని ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిపై కనీస దృష్టి సారించాలేదన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ప్రత్యేక చొరవతో మునిపల్లి మండలంలోని ప్రతి పల్లె అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మునిపల్లిలో ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరెలను మహిళలకు అందించారు. అనంతరం యువతకు కేసీఆర్ క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు శివకుమార్, సర్పంచ్ రమేశ్ ఉన్నారు.

## రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయలక్ష్మి

రాయికోడ్, అక్టోబర్ 8: రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన సీహెచ్ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఆదివారం రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు పదవి వచ్చేలా కృషి చేసిన స్థానిక నాయకులకు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ధన్యవాదలు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ మల్లికార్జున్‌పాటిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయికుమార్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్నపాటిల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బస్వరాజుపాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విఠల్, వరం చైర్మన్, వైస్ చైర్మన్ వీరారెడ్డి, తుకరాం, ఎంపీపీ కో–అప్షన్ మెంబర్ అబెదాలి, మండల బీఆర్ఎస్ కార్యాదర్శులు శంకర్, శశికుమార్, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.


మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయలక్ష్మి

## సంక్షేమ హాస్టళ్లను సద్వినియోగం చేసుకోవాలి

కంగ్టి, అక్టోబర్ 8: విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లను సద్వినియోగం చేసుకోవాలని సహాయ షెడ్యూల్డ్ అభివృద్ధి అధికారిణి తారాబాయి అన్నారు. ఆదివారం కంగ్టి, తడ్కల్‌లో ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన తరగతులతో పాటు షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ హాస్టల్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. హాస్టల్‌లో ఉంటూ ఉన్నత విద్యలు చదువుకోవాలని సూచించారు. విద్యార్థులతో ఆయా విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు హాస్టల్‌లోని రికార్డులను పరిశీలించారు.